1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | జూన్ 05, 2024 | www.navatelangana.com

అరవింద్ ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి
- కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

ధర్మపురి అరవింద్ ఇప్పటికైనా ప్రజా సమస్యలను పట్టించుకుని సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆకాంక్షించారు. తన ఓటమి అనంతరం సీఎంసీ కాలేజీ వద్ద మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. ముందుగా బిజెపి అభ్యర్థి అరవింద్ కు శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఐదేళ్లు ఎంపీగా పనిచేసిన అరవింద్ నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఎలాంటి అభివద్ధి పనులు చేపట్టలేదని, ఇప్పటికైనా పార్లమెంట్ పరిధిలో అభివద్ధి చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఇక్కడ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించి ముఖ్యంగా చెరుకు రైతుల సమస్యలను దష్టిలో పెట్టుకొని వెంటనే చక్కెర కర్మగారాన్ని పున ప్రారంభించాలని ఆయన కోరారు. అదేవిధంగా నిజామాబాద్ నగరాన్ని మార్చ్ సిటీగా చేయాల్సిన బాధ్యత కూడా అరవింద్ పైనే ఉందన్నారు. పసుపు బోర్డ్ నిజామాబాద్ జిల్లాలోనే ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

మోడీ వల్లనే గెలిచా
- బీజేపీ అభ్యర్థి అరవింద్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/డిచ్‌పల్లి



మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

మోడీ వల్లనే తాను నిజామాబాద్ ఎంపీగా మరోమారు గెలిచినట్టు ఎంపీ అరవింద్ అన్నారు. గెలుపొందిన అనంతరం మీడియాతో మాట్లాడారు. పసుపు రైతులు, చెరుకు రైతులు తమ వైపే ఉన్నారని అన్నారు. తనకు ఓట్లు వేసి గెలిపించిన ఓటర్లకు, నాయకులకు, బూత్ లెవల్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. మరోసారి మోడీ ప్రధాని కావడం ఆనందంగా ఉందని అన్నారు.

జహీరాబాద్ గడ్డ.. కాంగ్రెస్ అడ్డ

- జహీరాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్‌షెట్కార్ విక్టరీ
- నిజామాబాద్‌లో మరోసారి వికసించిన కమలం
- లక్ష పైచిలుకు మెజార్టీతో గెలిచిన అరవింద్
- రెండు చోట్ల తేలిపోయిన బీఆర్ఎస్
- ప్రశాంతంగా ఓట్ల లెక్కింపు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/డిచ్‌పల్లి/కామారెడ్డి

లోక్‌సభ ఎన్నికల పోరులో రెండు నియోజవకర్గాల్లో సైతం ముందు నుంచి భావించినట్టే బీజేపీ, కాంగ్రెస్ మధ్య టగ్గ్‌ఆఫ్ వార్ నడిచింది. జహీరాబాద్‌లో ప్రతి రౌండ్‌కు ఉత్కంఠగా ఓట్ల లెక్కింపు కొనసాగగా చివరకు కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ షెట్కార్ 46,174 ఓట్ల మేజార్టీతో గెలుపొందారు. జహీరాబాద్ కాంగ్రెస్‌కా అడ్డా అంటూ విక్టరీ సింబల్ చూయించారు. ఇక నిజామాబాద్‌లో మరోసారి కమలం వికసించింది. మొత్తం 15 రౌండ్‌లలో లెక్కింపు కొనసాగగా.. 4 రౌండ్‌లో మాత్రమే కాంగ్రెస్‌కు లీడ్ రాగా.. మిగతా వాటిల్లో బీజేపీ అభ్యర్థి అరవింద్‌కు అధిక ఓట్లు పోల్ అయ్యాయి. 1,09,241 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కాగా రెండు నియోజకవర్గాల్లో సైతం బీఆర్ఎస్ చతికిల పడింది. మూడో స్థానానికే పరిమితమైంది. కనీసం పోటీ ఇవ్వలేకపోయింది. ఓట్ల లెక్కింపు ఇరు చోట్ల ప్రశాంతంగా ముగిసింది. అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టి ఓట్ల లెక్కింపు చేపట్టడంతో సజావుగా సాగింది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు చేపట్టారు.

మే నెల 13వ తేదీనా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగగా.. దాదాపు 22 రోజుల తర్వాత మంగళవారం కౌంటింగ్ చేపట్టారు. ఉమ్మడి జిల్లాలో నిజామాబాద్, జహీరాబాద్ లోక్‌సభ స్థానాలు ఉండగా.. నిజామాబాద్ కౌంటింగ్ డిచ్‌పల్లిలోని సీఎంసీలో కౌంటింగ్ నిర్వహించారు. అయితే జహీరాబాద్ లెక్కింపు సంగారెడ్డిలోని గీతం యూనివర్సిటీలో లెక్కింపు నిర్వహించారు. లెక్కింపు సందర్భంగా పార్టీల నాయకుల సందడి నెలకొంది. ఉదయం 8 గంటలకు లెక్కింపు ప్రారంభించారు. అంతకంటే ముందు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కింపు చేపట్టారు.



కౌంటింగ్‌ను పరిశీలిస్తున్న అధికారి



నిజామాబాద్‌లో కమల వికాసం..

నిజామాబాద్ లోక్‌సభ స్థానంలో కమలం మరోసారి వికసించింది. బీజేపీ అభ్యర్థి అరవింద్ మరోమారు ఎంపీగా గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిపై 1,09,241 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మొత్తం 15 రౌండ్‌లలో లెక్కింపు చేపట్టారు. అయితే కాంగ్రెస్ అభ్యర్థి 4వ, 5వ, 14వ, 15వ రౌండ్‌లలోనే ఆధిక్యం కనబరిచారు. మిగతా 11 రౌండ్‌లలో అరవింద్ లీడ్‌లో నిలిచారు. అయితే బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ప్రతి రౌండ్‌లో సైతం మూడో స్థానానికే పరిమితం అయ్యారు. ఎలాంటి ప్రభావం చూపించలేకపోయారు. అసెంబ్లీ నియోజకవర్గాల్లో చూస్తే బోధన్, నిజామాబాద్ అర్బన్ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థి లీడ్‌లో ఉండగా.. మిగతా స్థానాల్లో బీజేపీ ముందంజలో నిలిచింది. మొత్తం పోలైన ఓట్లల్లో బీజేపీ అభ్యర్థి అరవింద్‌కు 5,92,318 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డికి 4,83,077 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్‌రెడ్డికి 1,02,406 ఓట్లు పోల్ అయ్యాయి. పోస్టల్ బ్యాలెట్‌లో సైతం అరవింద్ అధిక్యంలో నిలిచారు. పోస్టల్ బ్యాలెట్‌లో బీజేపీకి 4074, కాంగ్రెస్‌కు 2576, బీఆర్ఎస్‌కు 477 ఓట్లు వచ్చాయి.



ఎన్నిక ధృవీకరణ పత్రాన్ని అందుకుంటున్న అర్వింద్

జహీరాబాద్‌లో నువ్వా-నేనా..

ముందు నుంచి ఊహించినట్టు కాంగ్రెస్-బీజేపీ మధ్య నువ్వా నేనా అన్నట్టు పోరు నడిచింది. చివరకు కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ షెట్కార్ 46,174 ఓట్ల ఆధిక్యంతో మాజీ ఎంపీ.. తాజాగా గెలుపొందారు. బీజేపీ అభ్యర్థి బీబీపాటిల్‌కు 4,81,973 ఓట్లు పోల్ అవ్వగా.. బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కు 1,71,997 ఓట్లు వచ్చాయి. ప్రతి రౌడ్‌లోను కాంగ్రెస్, బీజేపీ మధ్య హోరాహోరీగా నడిచింది. కాంగ్రెస్ అభ్యర్థి స్వల్ప ఆధిక్యమే ప్రదర్శించడంతో చివరికి గెలుపు సునాసయం అయింది. కాంగ్రెస్ ఓటు బ్యాంకు బలంగా ఉండటంతో బీజేపీ అభ్యర్థి పోటీ ఇచ్చినా చివరకు సురేశ్ షెట్కార్ గెలుపొందారు.



ఎన్నిక ధృవీకరణ పత్రాన్ని అందుకుంటున్న సురేష్ షెట్కార్

పకడ్బందీగా ఓట్ల లెక్కింపు..

కాగా ఓట్ల లెక్కింపును అధికార యంత్రాంగం పకడ్బందీగా చేపట్టింది. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సజావుగా ఓట్ల లెక్కింపు పూర్తి చేసింది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెద్దఎత్తున బందోబస్తు నిర్వహించారు. అదనపు బలగాలను రప్పించి కౌంటింగ్ కేంద్రాల వద్ద మొహరింప జేశారు. దీంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా లెక్కింపు పూర్తయింది. ప్రశాంతంగా పోలింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు పూర్తి కావడంతో అధికార యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది.

తేలిపోయిన బీఆర్ఎస్..

గతమెంతో ఘనం అన్నట్లు బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల్లో తన పూర్వ వైభవం కోల్పోయింది. కనీసం పోటీ ఇవ్వలేకపోయింది. రెండు నియోజకవర్గాల్లోనూ స్వల్ప ఓట్లు మాత్రమే దక్కించుకుంది. నిజామాబాద్ లోక్‌సభ స్థానంలో బాజిరెడ్డి ప్రతి రౌండ్‌లోనూ ఓట్లు నాలుగు అంకెలకే పరిమితమైయ్యారు. తొలుత డిపాజిట్ కూడా దక్కుతుందో లేదో అని అనుమానాలు వ్యక్తమైయ్యాయి. కాగా ఆయన సొంత రూరల్ నియోజకవర్గంలో బీజేపీకి అత్యధిక మేజార్టీ రావడం విశేషం. రూరల్ నియోజకవర్గంలో బాజిరెడ్డికి 56674 ఓట్లు రాగా.. అరవింద్‌కు ఏకంగా 101474 ఓట్లు రావడం గమనార్హం. అర్బన్, ఆర్మూర్, బోధన్‌లో అత్యల్ప ఓట్లు పోల్ అయ్యాయి. ఇక జహీరాబాద్‌లో గాలి అనిల్ కుమార్ సైతం ప్రతి రౌండ్‌లో ఓట్లు నాలుగు అంకెలకే పరిమితం అయ్యాయి. ఎక్కడా పోటీ ఇచ్చిన దాఖలాలు లేవు.

నిజామాబాద్ లోక్‌సభ స్థానం

రౌండ్	బీజేపీ	కాంగ్రెస్	బీఆర్ఎస్
1వ	42128	30522	6992
2వ	45770	33440	6444
3వ	41789	36042	7106
4వ	34820	41592	6245
5వ	37369	39938	6896
6వ	45648	32703	8121
7వ	43273	30392	8857
8వ	43883	30712	7516
9వ	49537	27661	7628
10వ	49492	27853	7035
11వ	42643	28331	5814
12వ	41462	39366	6546
13వ	33877	33399	6985
14వ	24476	32171	6211
15వ	6990	11469	2828
పోస్టల్	4074	2576	477
మొత్తం	592318	483077	102406
లీడ్ : 1,09,241(అరవింద్-బీజేపీ)			



నిజామాబాద్ లోక్‌సభ అసెంబ్లీ స్థానాల వారీగా పోల్ అయిన ఓట్లు

క్రస	నియోజకవర్గం	బీజేపీ	కాంగ్రెస్	బీఆర్ఎస్
1.	ఆర్మూర్	83668	54999	8312
2.	బాల్కొండ	85845	53673	19643
3.	అర్బన్	80831	96,640	7124
4.	రూరల్	101474	56674	22590
5.	బోధన్	69472	82666	7742
6.	కోరుట్ల	92656	59704	20324
7.	జగిత్యాల	74298	76145	16194



కౌంటింగ్ కేంద్రం నుంచి వెనుదిరిగిన బీబీపాటిల్

జహీరాబాద్ లోక్‌సభ పరిధిలో అసెంబ్లీ స్థానాల వారీగా పార్టీలకు పోల్ అయిన ఓట్లు

క్రస	నియోజకవర్గం	కాంగ్రెస్	బీజేపీ	బీఆర్ఎస్
1.	కామారెడ్డి	66527	85610	23285
2.	ఎల్లారెడ్డి	63446	79335	20715
3.	బాన్సువాడ	66063	57200	21047
4.	జుక్కల్	63577	61832	20474
5.	జహీరాబాద్	--	--	--
6.	ఆందోల్	--	--	--
7.	నారాయణ్‌ఖేడ్	--	--	--

జహీరాబాద్ లోక్‌సభ స్థానం

రౌండ్	కాంగ్రెస్	బీజేపీ	బీఆర్ఎస్
1వ	27508	23350	8363
2వ	25688	23110	8093
3వ	24047	22858	8349
4వ	24000	23030	9681
5వ	23219	24983	7299
6వ	23234	25504	9010
7వ	23064	22952	10105
8వ	25678	22168	11527
9వ	26366	24851	9669
10వ	26346	25911	8277
11వ	25915	24096	7051
12వ	28886	25039	9211
13వ	25752	24925	6962
14వ	31332	23306	7391
15వ	27259	24646	7385
16వ	26822	22113	8052
17వ	20028	18695	5532
18వ	13518	11156	3863
19వ	11161	8341	4225
20వ	10105	7207	3322
21వ	3311	2470	691
22వ	24475	21132	8612
23వ	3310	2470	691
పోస్టల్	4499	6207	666
మొత్తం	528147	481973	171997
లీడ్ 46,174 (సురేశ్ షెట్కార్, కాంగ్రెస్)			

ఆలస్యం..అమృతం.. విషం

- నిజామాబాద్‌లో అభ్యర్థి ప్రకటనలో తాత్సారం చేసిన కాంగ్రెస్
- ముందే ప్రకటిస్తే మరింత మేలు అయ్యేదంటున్న కాంగ్రెస్ క్యాడర్
- బీఆర్ఎస్ ఓట్లు గంపగుత్తగా బీజేపీకి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/డిచ్‌పల్లి/కామారెడ్డి

కాంగ్రెస్ అధిష్టానం.. నిజామాబాద్ అభ్యర్థి ప్రకటనలో చేసిన తాత్సారం.. ఆ పార్టీ ఓ సీటును కోల్పోయినట్టు చేసిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బీజేపీతో పాటు బీఆర్ఎస్ అభ్యర్థులను ముందుగానే ప్రకటించగా.. కాంగ్రెస్ మాత్రం ఆచీతూచీగా అభ్యర్థి ప్రకటనపై అనేక అంచనాలు రూపొందించుకుంది. ఫలితంగా అభ్యర్థి ప్రకటన ఆలస్యం కావడంతో గెలుపు అంచున ఓటమి చవిచూసినట్టు ఆ పార్టీ క్యాడర్ భావిస్తుంది. అరవింద్‌పై వ్యతిరేకత ఉన్నా.. దాన్ని క్యాచ్ చేసుకోవడంలో కాంగ్రెస్ విఫలమైనట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో నిజామాబాద్ రూరల్‌తో పాటు బోధన్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలుండగా, అర్బన్, ఆర్మూర్‌లో బీజేపీ బాల్కొండ, జగిత్యాల, కోరుట్లలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగిత్యాల నివాసి కావడంతో ఎలాగైనా తన నియోజకవర్గంలో ప్రజలు సంపూర్ణమైన మద్దతు ఇస్తారని విశ్వాసంతో నిజామాబాద్ జిల్లాకి అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రచారం నిర్వహించారు. దీంతో జగిత్యాల, కోరుట్లలో ఆశించినంతగా ఓట్లు రాలేదని ఫలితాలను బట్టి తెలుస్తుంది. నిజామాబాద్ రూరల్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నా.. ఆశించినంత స్థాయిలో ఓట్లు రాకపోవడం గమనార్హం. బీజేపీ అభ్యర్థి లక్షకు పైగా ఓట్లు సాధించగా జీవన్‌రెడ్డి మాత్రం 50 వేలకే పరిమితమయ్యారు.

మూడోస్థానానికే బాజిరెడ్డి

బిజెపి ఎంపీ అభ్యర్థిగా ధర్మపురి అరవింద్‌కు 5 లక్ష పై చిలుకు ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డికి నాలుగు లక్షల 22 వేల ఓట్లు రాగా ఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు లక్షకే పరిమితం అయ్యారు. దీంతో మూడో స్థానానికి పరిమితం అయ్యారు. ఆర్మూర్, బాన్సువాడ, నిజామాబాద్ రూరల్‌లో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన అనుభవం ఉన్నా. పరిచయాలు ఉన్నా.. ఎంపీ ఎన్నికల్లో చతికిల పడ్డారు. బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి గంపగుత్తగా పడ్డట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

ఆలస్యంగా అభ్యర్థిని ప్రకటించగా.. అప్పటికే బిజెపి బీఆర్ఎస్ పుంజుకొని మండల నియోజకవర్గ కేంద్రాలు పెద్ద గ్రామాలలో ఎంపీ అభ్యర్థులు ఎమ్మెల్యేలతో సభలు సమావేశాలు నిర్వహించుకొని ప్రజల వద్దకు వెళ్లారు. కాగా బీఆర్ఎస్ నుంచి బీజేపీకి క్రాస్ ఓటింగ్ జరిగినట్టు పుకార్లు షికార్లు కొడుతున్నాయి. దీనికి తోడు రాష్ట్రంలో అధికారంలో ఉన్నామన్న అతివిశ్వాసం సైతం కొంప ముంచినట్టు భోగట్ట.

కాంగ్రెస్ సైలెంట్ ఓటింగ్‌పై భారీ ఆశలు పెట్టుకుంది. అయితే వారి ఆశలు అడి ఆశాలయ్యాయి. ఎన్నికల రోజు తర్వాత సైతం చాలా మంది కాంగ్రెస్‌కు ఓటేసిన విషయం చెప్పడం లేదని, అవన్నీ తమకు కలిసి వస్తాయని, గెలుపు తీరాలకు చేర్చుతాయనీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అంత భావించారు. కానీ అలా జరగలేదని చెప్పక తప్పదు.

ఎన్నికల రోజు మాత్రం ఏ గ్రామానికి వెళ్లిన గ్రామాల్లో ఉండే నాయకులు కార్యకర్తలు పోలింగ్ బూత్‌ల వద్దకు రాకుండానే ముఖం చాటేయడం దానికంటే రెండు రోజులు ముందు నుండే బిజెపికి సపోర్టు చేశారని పలువురు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి సొంత నియోజకవర్గంలోని ఆశించిన మేరకు ఓట్లు రాకపోవడం గమనార్హం.



కౌంటింగ్ కేంద్రం నుంచి వెనుదిరుగుతున్న జీవన్‌రెడ్డి

జహీరాబాద్‌లో పనిచేయని మోడీ చరిష్మా

బిజెపి పార్టీ ఏ అభ్యర్థి నిలబెట్టినా మోడీ చరిష్మాతో గుడ్డిగా గెలుస్తారని బీజేపీ అతివిశ్వాసం ప్రదర్శించనట్టు ఆరోపణలు వ్యక్తమైయ్యాయి. గతంలో బిఆర్ఎస్ పార్టీలో రెండుసార్లు ఎంపీగా పోటీ చేసిన బీబీ పార్టీలకు టికెట్ ఇచ్చి బరిలో దింపింది. బీబీ పాటిల్‌కు గ్రామస్థాయిలో కార్యకర్తలు లేకపోవడం, గత బిఆర్ఎస్ పార్టీలో అతనిని ఎదగకుండా ఆయా నియోజకవర్గ మండలాల నాయకులు అతని పక్కన పెట్టడంతో క్యాడర్ లేకుండా పోయింది. బిజెపి పార్టీ నుండి కాకుండా వేరే పార్టీ నుండి బీబీ పాటిల్ పోటీ చేసినట్లయితే ఈ ఓట్లు కూడా వచ్చేవి కావు, అతనిపై ఉన్న కొద్దిపాటి వ్యతిరేకతనే ఆయన ఓడిపోవడానికి కారణమైంది. నాయకుడనే వ్యక్తి అతని నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఏమి జరుగుతుంది ప్రజలు ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.. తన వల్ల ఆ ఇబ్బందులను తొలగించవచ్చని ఆలోచిస్తేనే ఈ రోజుల్లో నాయకునిగా కొనసాగే అవకాశం ఉంది.

అభ్యర్థిని కాదు.. మోడీ ముఖంతో ప్రచారం..

గ్రామాల్లో బిజెపి ఎంపీ అభ్యర్థి నాయకులు ప్రచారం చేసినప్పుడల్లా మోడీ ముఖం, అయోధ్య రాం మందిర నిర్మాణం, హిందూత్వం ఇతరత్రా కారణాలు, విషయాలను తీసుకుని పోవడంతో ఈ విషయాలు మెజార్టీ ఓటర్లను ప్రభావితం చేశాయని చెప్పవచ్చు. దీంతో చాలా చోట్ల అభ్యర్థులతో సంబంధం లేకుండానే యువత ఇతరులు బీజేపీ జపం చేశారు. నిజామాబాద్ ఎంపీగా ఉన్న అర్వింద్ తన ఐదేళ్ల పదవి కాలంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఇదే కాకుండా కొందరు నాయకులకు దగ్గర తీసుకోక పోవడంతో ఆయనపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. నిజామాబాద్ లోక్ సభ స్థానంలోని ఏడు అసెంబ్లీ సెగెమెంట్‌లలో ముస్లిం,మైనార్టీలు కూడా అత్యధికంగా ఉన్నారు. నిజామాబాద్ అర్బన్, బోధన్, జగిత్యాల నియోజకవర్గాల్లో ముస్లిం ఓటర్ల సంఖ్య చాలా ఎక్కువగానే ఉంది. ఇది హిందువులకు, ముస్లింలకు మధ్య జరిగే యుద్ధం అనే రీతిలో బీజేపీ ప్రజల్లో తీసుక పోవడంలో సక్సెసయ్యింది. ఇదే అభ్యర్థి వ్యక్తిత్వాన్ని, గుణగణాలను, ఇతర లోపాలను పక్కన పెట్టేసినట్లు ఫలితాలను బట్టి చెప్పుకోక తప్పదు. ఓటర్లు ఒక్కటే ఆలోచించారు. మోడీ మళ్లీ రావాలి.. బీజేపీకి ఓటేయ్యాలని.. దీంతో అరవింద్ ఏకంగా లక్ష పై చిలుకు మేజార్టీతో గెలుపొందారు.

భారత్ పెట్రోలియం సూపర్ మార్కెట్ ప్రారంభం



నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారితో గాయత్రి ఫిల్లింగ్ స్టేషన్‌లో ఇన్ అండ్ అవుట్ సూపర్ మార్కెట్‌ను నిజామాబాద్ టెరిటరీ మేనేజర్ బి.శ్రవణ్ కుమార్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బంక్ యజమాని సిగసారం గంగారాం మాట్లాడుతూ... పల్లె ప్రజలకు నాణ్యమైన వస్తువులను అందించాలనే ఉద్దేశ్యంతో సూపర్ మార్కెట్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇందులో ప్రజలకు అవసరమయ్యే నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకే అందుబాటులో ఉంచామని అన్నారు. కార్యక్రమంలో సేల్స్ అధికారి రితీష్ కుమార్, ఇన్ అండ్ అవుట్ మేనేజర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

12 కల్లా ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలి

- ఐకెపి ఏపిడి రవీందర్



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జూన్ 12 కల్లా ఏకరూప దుస్తుల తయారీని పూర్తి చేయాలని ఐకెపి ఏపీడీ రవీందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో ఏకరూప దుస్తుల తయారీని పరిశీలించారు. గ్రామ గ్రామాన మహిళ శక్తి టైలరింగ్ సెంటర్లను ప్రారంభించి విద్యార్థులకు సకాలంలో దుస్తు లు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీఎంను ఆదేశించారు. ఆయన వెంట మార్కెటింగ్ డిపిఎం సాయిలు, ఏపిఎం రవీందర్ రెడ్డి, సిబిఒ ఆడిటర్ జనార్ధన్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, మండల సమైక్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా అన్వర్ మెమోరియల్ హ్యాండ్‌బాల్ టోర్నీ ప్రారంభం



హ్యాండ్‌బాల్ టోర్ని ప్రారంభోత్సవంలో ప్రాల్గొన్న క్రీడాకారులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి యాసిన్ ఆధ్వర్యంలో మొదటి రాష్ట్రస్థాయి ఇన్విటేషన్ అన్వర్ మెమోరియల్ టోర్నమెంట్ మంగళవారం స్థానిక డిఎస్ఏ మైదానంలో అట్టహాసంగా ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్రంలోని 10 మెన్ 05 ఉమెన్ జట్లు పాల్గొన్నాయి. టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి వరంగల్ హ్యాండ్ బాల్ కార్యదర్శి విష్ణువర్ధన్ హాజరై మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్‌కు అన్వర్ ఎనలేని సేవలు చేశారని, మహమ్మద్ అన్వర్ హ్యాండ్ బాల్ క్రీడను రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో క్రీడాకారులను తీర్చిదిద్దారని అన్నారు. అనంతరం నిజామాబాద్ జిల్లా కార్యదర్శి తనను హ్యాండ్ బాల్ క్రీడకు పరిచయం చేసింది అన్వర్ అని, ఆయన స్థానంలో ఈరోజు జిల్లా అసోసియేషన్ కార్యదర్శిగా జిల్లా హ్యాండ్ బాల్ క్రీడలో రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దుతానని తెలిపారు. రాష్ట్ర అసోసియేషన్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని తెలిపారు. ఈ టోర్నమెంట్ రెండు రోజులు నిర్వహిస్తామని ఆయన అన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసి టోర్నీ ప్రారంభించారు. టోర్నీ ప్రారంభ మ్యాచ్లో కరీంనగర్ జట్టు డైమండ్ హెచ్‌బీ జట్టు తలపడగ డైమండ్ హెచ్‌బీ జట్టు 18 -3 తేడాతో కరీంనగర్ జట్టుపై, నిజామాబాద్ ఆదిలాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో 13 -2 తేడాతో నిజామాబాద్ జట్టు ఆదిలాబాద్ జట్టుపై గెలిచాయి. మహబూబ్‌నగర్ కరీంనగర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో 23-11 తేడాతో మహబూబ్‌నగర్ జట్టు విజయాలు సాధించాయి. ఈ టోర్నీకి రెఫ్రీలుగా మనీతేజ, హసన్, షోయబ్, సర్వరాజ్ వ్యవహరించారు. కార్యక్రమంలో షాబుద్దీన్, మధు, కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వార్షికోత్సవం విజయవంతం చేయండి

నవతెలంగాణ-ముప్కాల్

'మమత నర్సింగ్ హెూం' ముప్కాల్ 44వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 8న రక్తదాన శిబిరం, ఈ నెల 5 నుంచి జిల్లా స్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ కమిటీ సభ్యులు కె.గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 'మమత నర్సింగ్ హెూం' ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఉమా మహేశ్వర్ రెడ్డి ఎంతో మంది రోగులకు చికిత్సలు అందిస్తూ ప్రాణాలు కాపాడినట్లు గుర్తుచేశారు. చుట్టుపక్కల గ్రామాలకు ఈ ఆసుపత్రి ఒక దేవాలయం అని అన్నారు. ఆసుపత్రిపై అభిమానంతో ఇట్టి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రక్తదాన శిబిరంలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. క్రికెట్ ఆటలో తమ తమ పేర్లను నమోదు చేసుకోవాలంటే ఈ కింది 8096878732, 9121497237 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ కమిటీ సభ్యులు టి.సాయన్న, గద్దల గంగారాం, అంజయ్య, అజయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇందల్‌వాయిలో గాలివాన బీభత్సం



గాలికి జరిగిన బారికేడ్లు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలకేంద్రంలో మంగళవారం గాలి వాన బీభత్సం సృష్టించింది. ఇందల్‌వాయి గ్రామ కమాన్‌వద్ద జాతీయ రహదారిపై ఉన్న బారికేడ్లు రోడ్డు మధ్యలోకి వచ్చిపడ్డాయి. ఇదే కాకుండా రహదారి వెంట రాక పోకలు సాగించే ద్విచక్ర వాహన దారులు వర్షానికి కిందపడి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. టోల్ ప్లాజా అధికారులు ఇందల్ వాయి గ్రామానికి యు టర్న్ చేసే వద్ద బారికేడ్లతో మూసీ వేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, గతం లాగా యు టర్న్ వద్ద బారికేడ్లను లేకుండా చుడాలని పలువురు కోరుతున్నారు. పలువురు యువకులు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందజేసినట్లు పలువురు తెలిపారు.

నాయకుల సంబరాలు



సంబురాల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మంగళవారం ప్రకటించిన ఎంపి ఎన్నికల ఫలితాల్లో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ భారీ మెజార్టీ తో విజయం సాధించడంతో మండల బిజెపి నాయకులు ఇందల్ వాయి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ప్రారంభమయ్యేది ఎప్పుడు?

- చదువులు అంతంత మాత్రమే
- నాలుగు గంటలే స్కూల్
- ఆందోళన చెందుతున్న తల్లి దండ్రులు
- రెండున్నర సంవత్సరాలుగా బిల్డింగ్ పనులు



ప్రహరీ పనులను చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-మాక్లూర్

గత ప్రభుత్వం పాఠశాలల నూతన భవనాలు ఏర్పాటు కోసం నిధులను మంజూరు చేసింది. అందులో భాగంగానే మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురాతన భవనాన్ని తొలగించి నూతన భవనం ఏర్పాటు చేయాలని తొలగించారు. ఈ పాఠశాలలో చదువుకొన్న నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త సహకారంతో ప్రభుత్వం నుంచి రూ. 4.70 కోట్ల నిధులను మంజూరు చేయించారు. గణేష్ గుప్త, ఆయన సోదరుడు మహేష్ గుప్త కలిసి రూ. కోటి రూపాయలు పాఠశాల అభివృద్ధికి అందిస్తున్నట్లు ప్రకటించారు. మొత్తం రూ. 5.70 కోట్లతో నూతన పాఠశాల భవణం నిర్మాణ పనులు ఫిబ్రవరి 17, 2022 న ప్రారంభించారు.

ఐదు సంవత్సరాల విద్య దూరం..

ఇప్పటి వరకు విద్యార్థులు సుమారు ఐదు సంవత్సరాల విద్య దురమైనట్లు స్థానికులు అంటున్నారు. రెండు సంవత్సరాలు కరోనాతో, కరోనా అనంతరం నూతన భవన నిర్మాణంతో విద్యార్థులకు చదువు సరిగ్గా అందడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నాలుగు గంటలే చదువులు..

పాత పాఠశాలను కూల్చి వేసి నూతన పాఠశాల భవనం పనులు ప్రారంభించారు. అప్పటినుండి పాఠశాల 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువు చెప్పారు. 1వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు కొద్ది రోజులు ఉర్దూ ప్రభుత్వ పాఠశాలలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్య బోధన కొనసాగించారు.

నాలుగు గంటల విద్యతో విద్యార్థుల చదువులు అంతంత మాత్రమే ఉన్నాయని తల్లి దండ్రులు ఆందోళన చెందుతున్నారు. బిసి హాస్టల్‌లో విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల దూరం కావడంతో విద్యార్థులు తక్కువ అయ్యారు. దీంతో మరి కొద్దిరోజులకు ప్రయిమరి పాఠశాలను బీసి హాస్టల్‌కు బదిలీ చేశారు. దీంతో ప్రయిమరీ విద్యార్థుల చదువులు కొద్దిగా పుంజుకున్నాయని తల్లిదండ్రులు తెలిపారు.

డోర్లు, కిటికీలు, వైరింగ్, ఫ్లంబింగ్ మాత్రమే ఉంది...

నూతన పాఠశాల బావన నిర్మాణంలో డోర్లు, కిటికీలు, విద్యుత్ వైరింగ్, నీటి ఫ్లంబింగ్ పనులు ఉన్నాయి. వీటిని పూర్తిచేస్తే పాఠశాల పనులు పూర్తవుతాయి. ప్రహరీ గోడ, డైనింగ్ హాల్ పనులు కొన సాగుతున్నాయి. ఆధునిక పద్ధతుల్లో విశాలమైన గదులు నిర్మిస్తున్నారు.

నత్తనడకన పాఠశాల భవనం...

పాఠశాల భవన నిర్మాణ పనులు ప్రారంభించి రెండున్నర సంవత్సరాలు పూర్తయిన ఇప్పటి వరకు పనులు మాత్రం కాకపోవడంతో విద్యార్థుల తల్లి దండ్రులు ఆందోళన చెందుతున్నారు. తమ పిల్లల చదువులు అంతంత మాత్రంగానే ఉన్నాయని, కొందరు ప్రయివేట్ పాఠశాలకు, మరి కొందరు కస్తూరిబా పాఠశాలకు పంపిస్తున్నారు. ఎప్పుడు నూతన భవనాన్ని ప్రారంభిస్తారని ఎదురు చూస్తున్నారు.

త్వరగా పనులు పూర్తి చేయాలి



పిల్లలకు చదువులు సరిగ్గా అందడం లేదు. చదువు పట్ల పిల్లలు ఆశక్తి చూపడం లేదు. గత ఐదు సంవత్సరాలుగా విద్యార్థులకు సరైన విద్య అందడం లేదు. త్వరగా పాఠశాల భావన నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరుతున్నాం.

విద్యార్థి తండ్రి తిరుమల నరేష్

ఎప్పుడు పూర్తి చేస్తారో తెలియడం లేదు



నూతన పాఠశాలను ఎప్పుడు పూర్తి చేసి ప్రారంభిస్తారో తెలియడం లేదు. ఎవ్వరినీ అడిగిన సరైన సమాధానం రావడం లేదు. త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడాలి.

ఎస్ఎంసి చైర్మన్ మర్ల దత్తాద్రి

టీడీపీ నాయకుల సంబరాలు



సంబురాలు జరుపుకుంటున్న టీడీపీ శ్రేణులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలుగుదేశం, జనసేన బీజేపీ కూటమి ఆంధ్రప్రదేశ్‌లో ఘనవిజయం సాధించిన సందర్భంగా నిజామాబాద్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు తమ్ముళ్ల ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఇది ప్రజల తీర్పు అని ఆంధ్రప్రదేశ్లో టిడిపి కూటమి భారీ విజయం సాధించడంతో తెలుగు తమ్ముళ్ల ఆనందంలో సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం అర్బన్ అధ్యక్షులు అంబిక సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్ పాల్గొని, గత ఐదు సంవత్సరాలుగా సైకో జగన్ పాలనలో ప్రజలు పడ్డ ఆవేదనను ఓటు రూపంలో చూపించారు. నారా చంద్రబాబు నాయుడును భారీ మెజారిటీతో గెలిపించుకొని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఒక విజనరీ వ్యక్తి నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాత బాబునే అని ప్రజలు నిర్ణయించుకున్నారని అన్నారు. కార్యక్రమంలో బొబ్బ నరసింహ రావు, శంకర్ ముదిరాజ్, నవాటే నర్సయ్య, లవంగ రాజు, అశోక్ అర్సపల్లి, షేక్ ఫిరోజ్, గంగూనే రాజేశ్వర్, మల్లారెడ్డి, రమేష్, రాజేశ్వర్ గుప్తా, స్వామి, చెన్నమ్మ, షేక్ ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురికి శుభాకాంక్షలు తెలిపిన ఆర్ఆర్ ఫౌండేషన్ డైరెక్టర్



నవతెలంగాణ-ఆర్మూర్

జిల్లా ఎంపీగా రెండవసారి విజయం సాధించిన ధర్మపురి అరవింద్‌కు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి కుమార్తె ఆర్ఆర్ ఫౌండేషన్ డైరెక్టర్ పైడి సుచరిత రెడ్డి మంగళవారం ఎంపీ నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. అవినీతి మచ్చ లేని అరవింద్ గెలవడం సంతోషకరమని కేంద్రం నుండి మరిన్ని నిధులు ఎంపీ ద్వారా వస్తాయి అని అన్నారు.

గెలుపునకు బాటలు

నవతెలంగాణ-ఆర్మూర్

గత ఐదు సంవత్సరాల్లో తాను చేసిన పనులే మరోసారి ఎంపీగా గెలిపించేందుకు దోహదం చేస్తాయని ధీమాతో రెండోసారి గెలుపొందిన ధర్మపురి అరవింద్ సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

గెలుపునకు బాటలు వేసిన...

రెండవసారి ఎంపీగా గెలుపొందిన అరవింద్ పసుపు బోర్డు ఏర్పాటు హామీ నిలబెట్టుకున్నట్లు ఎన్నికల ప్రచారం నుండి చెబుతూ వచ్చారు. కేంద్రం తీసుకున్న నిర్ణయాలతోనే ఈ సీజన్లో రైతులకు పసుపుపై మంచి ధర వచ్చిందని, ఆర్మూర్, ఆదిలాబాద్ రైల్వే లైన్ పూర్తిస్థాయిలో కేంద్రమే చేపట్టేలా ఒప్పించారు.

ఆర్మూర్, మంచిర్యాల ఎన్‌హెచ్-63 విస్తరణ అభివృద్ధికి పనులు ప్రారంభమయ్యాయి. ఇందులో 75శాతం నిజామాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలో ఉండగా గ్రామీణ సడక్ యోజన కింద రోడ్ల నిర్మాణం జరిగింది. పలు రైల్వే వంతెనల ఏర్పాటుకు చొరవ చూపారు. మండలంలోని గోవింద్‌పేట్ వెళ్లే దారిలో ఆర్వోబి నిర్మాణం పూర్తయింది. మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉంది.

మాధవ్‌నగర్‌లో ఈ సంవత్సరం చివర్లో పూర్తికానుండగా, అడవి మామిడిపల్లిలో నిధుల మళ్లింపు కారణంగా కొంత జాప్యం జరిగి పనులు నడుస్తున్నాయి. ఇటీవల జిల్లాలోని అర్సపల్లి ఆర్‌ఓబి పనులు ప్రారంమయ్యాయి. బోధన్‌లోని ఆర్‌ఓబి, ఎడపల్లి వద్ద ఆర్‌యుబి పనులు ప్రారంభం కావాల్సి ఉంది. రెండు కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు చేశారు.

యువత ఎదురుచూపులు....

జిల్లాలోని ఆహారశుద్ధి పరిశ్రమల ఏర్పాటు చేస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా నేటి యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. జిల్లాలోని జక్రాన్‌పల్లి ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు జరగాలి. అప్పుడే పరిశ్రమల ఏర్పాటుకు ఆసక్తి చూపడంతో పాటు వాణిజ్య పరంగా ఈ ప్రాంతం పుంజుకుంటుంది. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికై, వలసల నివారణకు శాశ్వత పరిష్కారాలకు నూతన ఎంపీ ఋకృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

చందాలు చేసి అంత్యక్రియలు



చందాలు వేసి అంత్యక్రియలు చేసిన గ్రామస్తులు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని మానిక్ బండార్ గ్రామంలో వీరేశం(55) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం.. కొన్ని నెలల నుంచి గ్రామానికి ఉపాధి కోసం వచ్చి సీసకమ్మరి వృత్తి పని చేసుకుంటూ వీరేశం కుటుంబం జీవనం కొనసాగిస్తున్నారు. అంత్యక్రియలకు డబ్బులులేక పోవడంతో గ్రామస్థులు, యువకులు ముందుకు వచ్చి తలాకొంత్త చందాలు చేసి అంత్యక్రియలు నిర్వహించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.

ఓట్ల లెక్కింపు కేంద్రంలో స్పృహ తప్పి పడిపోయిన ఉద్యోగి

నవతెలంగాణ-భీంగల్‌రూరల్

ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో మంగళవారం ఉదయం ఓఉద్యోగి స్పృహ తప్పి పడిపోయారు. ఆ వ్యక్తిని వెంటనే అక్కడి సిబ్బంది 108 లో నిజామాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి బాగానే ఉందని వైద్యులు తెలపారు. ఆ ఉద్యోగి జిల్లాకు చెందిన భీంగల్ మండలం బడా భీంగల్ గ్రామానికి చెందిన జె.నవీన్ కాగా కుటుంబీకులకు సమాచారం అందజేశారు.



ప్రైవేటులో క్రీడల ఊసేలేదు

- ర్యాంకులపైనే దృష్టి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



జిల్లాలో ప్రతి ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలలో పాఠశాలలో విద్యాబోధనతో పాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు మా విద్యాసంస్థలో ప్రతి తరగతిలో పరిమితమైన విద్యార్థులు, ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధ, అర్థం కాని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించబడునని వాల్ పోస్టర్లు, ఫ్లెక్సీలలో ఏర్పాటు చేసి ప్రచారం కొనసాగిస్తున్నారు. తప్పితే ఏ ప్రైవేట్ విద్యాసంస్థలోను, కార్పొరేట్ విద్యా సంస్థల్లోనూ ఒలంపియాడ్ స్కూళ్లలోనూ ఎక్కడ ఏమాత్రం అమలులో లేదు.

విద్యార్థి దశలో చదువు ఎంత ముఖ్యమైనదో దానికంటే అతి ముఖ్యమైనది క్రీడలు... ఎక్కడ...? ఏ పాఠశాల్లోనూ క్రీడలు నిర్వహించడానికి ముందుకు వచ్చే తరుణంలో లేరు. ఏ ప్రైవేట్ విద్యాసంస్థలలోనైనా, విద్యార్థులు క్రీడల్లో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో క్రీడలను ఆడించిన దాఖలాలు లేవు.

ఇప్పటికీ ఎన్నో విద్యా సంస్థల్లో మెరుగైన విద్యార్థులను పరిగణలోకి తీసుకొని, వారితోనే ర్యాంకులు మంచి మార్కులు రాబట్టి, ప్రచారాలు కొనసాగిస్తున్నారు. కానీ ఏ ఒక్క పాఠశాలలో పూర్తి ప్రతిభగల విద్యార్థులు లేరు.. ఆటలు లేవు.

ఆటలు విద్యార్థికి క్రీడా స్ఫూర్తిని, పట్టుదలను, పోటీతత్వాన్ని ఇవన్నీ నేర్పిస్తుంది. ఆటలు ఆడడంతోనే విద్యార్థి దశనుండే నాయకత్వ లక్షణాలు అలవాటు అవుతాయి. వీటన్నింటిని వదిలేసి 'చదువు' అనే ఒక్క పదంతో ప్రతి ఒక్కరు చదవాలి అనే అంశాన్ని విద్యార్థులకు రుద్దుతున్నారు. ఇక ఏ రోజుకు విద్యార్థుల పరిస్థితులు మారుతాయో.. ఏంటో అనేది వేచి చూడాలి.

విద్యాసంస్థలవారిని తల్లిదండ్రులు ఏమైనా అంటే పాఠశాలలలో విద్యార్థులకు ఆటలు ఆడించడం లేదు. అసలు కొన్ని పాఠశాలలకు క్రీడాస్థలాలే లేకుండా ఉన్నాయి. మరికొన్ని పాఠశాలలు క్రీడాస్థలం ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు అరకొరగ ఒకరో ఇద్దరో విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పిన మాటను పట్టుకొని, విద్యార్థులకు ఆటలను దూరం చేస్తున్నారు. ఏ పాఠశాలలోనైనా 7, 8 పీరియడ్‌లు ఉంటే అందులో ఆటలాడించేందుకు స్థలం లేకపోవడం, ఆటలాడించేందుకు సరైన పీఈటీలు లేకపోవడంతో విద్యార్థులు మానసికంగాను, శారీరకంగాను ఇబ్బందులకు గురి అవుతున్నారు.

పాఠశాల యాజమాన్యాలు మా పాఠశాలలో అన్ని రకాల క్రీడలు ఉన్నాయి.. అందరూ ఆటలాడుతున్నారు అని చెప్పుకోవడం తప్ప, ఎక్కడ ఏ ఒక్క పాఠశాలలను ఆటలాడించడం లేదు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే పరిస్థితుల్లో లేరు.

కనీసం ఇప్పటికైనా ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు ఆటలు ఆడించి, వారిలో స్ఫూర్తిని నింపుతూ, విద్యార్థులకు ముందుకు వెళ్లే అవకాశాలను కల్పిస్తారని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. విద్యార్థులకు అవుట్డోర్ గేమ్స్ లేవు...?, ఇండోర్ గేమ్స్ లేవు...? ఏ పాఠశాలలో అయినా చిన్నపాటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, వారి పాఠశాల ప్రచారాలు తప్పితే, ఆటల పైన ఆసక్తిని కొనసాగించడం లేదు. విద్యార్థులు ఆటలు ఆడటంతోనైనా కనీసం పాఠశాలకు రావాలని ఆలోచన కాస్తయినా మెరుగుపడుతుందని విద్యావంతులు, విద్య నిపుణులు అంటున్నారు. ఆటలాడించడంతో తోటి మిత్రులు కలుస్తారు. వారితో సత్సంబంధాలు మెరుగుపడతాయన్నారు. పాఠ్యాంశాలపైన శ్రద్ధవహిస్తారని నిపుణులు అంటున్నారు.

ఎంపీని అభినందించిన మాజీ సర్పంచ్


సురేష్ షెట్కార్‌ను సన్మానించిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్
జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన ఎంపీ సురేష్‌షెట్కార్‌ను నాగిరెడ్డిపేట మాజీ సర్పంచ్ విఠల్‌రెడ్డి జహీరాబాద్‌లో కలిసి శాలువాతో సత్కరించారు. నాగిరెడ్డిపేట్ అభివృద్ధికి సహకరించాలని ఎంపీని కోరారు. ఆయన వెంట నారాయణరెడ్డి, సుధాకర్, కిషన్‌రెడ్డి తదితరులున్నారు.

అప్పుల బాధతో మహిళ ఆత్మహత్య


మృతి చెందిన నాన్గోత్ గంగి

నవతెలంగాణ-రామారెడ్డి
అప్పుల బాధతో మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కన్నాపూర్ తండాకు చెందిన నాన్గోత్ గంగి (49), చిన్న కుమారుడు విదేశాలకు బతుకుదెరువు కోసం అప్పుచేసి 4 సార్లు వెళ్లి తిరిగి వచ్చాడు. అప్పులు పెరిగి దాదాపు రూ.5లక్షలకు చేరడంతో మనస్థాపం చెంది సోమవారం సాయంత్రం క్రిమిసంహారక మందు సేవించి అపస్మారక స్థితిలో ఉండటంతో, కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వారు గమనించి కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం 2 గంటలకు మృతిచెందింది. భర్త బావ్ సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ రవీందర్ తెలిపారు.


నాగిరెడ్డిపేట్: సంబురాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు


పోతంగల్‌లో...


భిక్నూర్‌లో...

కాంగ్రెస్ పార్టీ సంబురాలు

నవతెలంగాణ-విలేకరుల బృందం
జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ విజయం సాధించడంతో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా మంగళవారం కాంగ్రెస్ నాయకులు సంబురాలు నిర్వహించారు.

నాగిరెడ్డిపేట్ : మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ఆదరించిన నాగిరెడ్డిపేట్ మండల ప్రజలకు వారు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసురెడ్డి, విఠల్‌రెడ్డి, బోయిని విట్టల్, నారాయణరెడ్డి, షాహిద్ పాషా, గంగారెడ్డి, సాయగౌడ్, శేఖర్, ఫారూఖ్‌సాబ్, బషుమియా తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోతంగల్ : మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఆనందోత్సవాలు జహిరాబాద్ ఎంపీ స్థానాన్ని సురేష్ షెట్కార్ కైవసం చేసుకొని కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపారని కాంగ్రెస్ కార్యకర్తలు తెలిపారు.

భిక్కనూర్ : పట్టణంలో పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బాణాసంచాలు కాల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు మద్ది చంద్రకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో పేదల పక్షపాతి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సురేష్ షెట్కార్ అఖండ విజయం సాధించిన శుభ తరుణంలో ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. దేశంలో రాహుల్‌గాంధీ, రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై ఎల్లప్పుడూ పేదల పక్షాన ఉండే కాంగ్రెస్ పార్టీనీ నియోజక ప్రజలు ఆదరించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దయాకర్‌రెడ్డి, నాయకులు లింబాద్రి, మైపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, జనార్దన్‌రెడ్డి, వెంకటేష్, ఆంజనేయులు, సురేష్, భూమయ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జహీరాబాద్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ విజయం సాధించడంతో మద్నూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాకాయలు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు.

లింగంపేట్ : జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందడంతో మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బుర్ర నారాగౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నినాదాలతో లింగంపేట్ పట్టణ వీధులన్నీ మారుమోగాయి. అదేవిధంగా మండలంలోని ఆయాగ్రా మాల్లో కాంగ్రెస్ పార్టీ అభిమానులు అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు సురేష్ షెట్కర్ గెలుపొందడంతో గ్రామగ్రామాన గిరిజన తండాల్లో టపాసులు కాల్చారు.


మద్నూర్: టపాసులు పేల్చుతున్న కాంగ్రెస్ నాయకులు


లింగంపేట్‌లో...

పెద్దకొడప్‌గల్ : మండల కేంద్రంతో పాటు కాటేపల్లి, కస్లాబాద్, బూరుగుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు పేల్చి మిఠాయిలు పంచుకొని గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ఆదరించిన మండల ప్రజలకు వారు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మోహన్, పండరి, మల్లప్ప పటేల్, మొగ్లాగౌడ్, రషీద్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటగిరి : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలవడంతో టపాకాయలు పేల్చి సంబరాలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షాహిద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగాధర దేశాయ్, మాజీ వైస్ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాసరావు, కొల్లూరి కిషోర్ బాబు, శివరాజ్ దేశాయ్, కోట్టం మనోహర్, సలీం, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండలంలోని ప్రతి గ్రామంలో సురేష్ షెట్కర్ ఎం.పిగా జహీరాబాద్ నుంచి గెలిపొందడంతో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు.


పెద్దకొడప్‌గల్: సంబురాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు


కోటగిరిలో...


సదాశివనగర్‌లో...

హెచ్ఐవీ, గృహహింస చట్టాలపై అవగాహన

- వార్డ్ ఆర్గనైజేషన్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ రజిత


అవగాహన కల్పిస్తున్న కోఆర్డినేటర్ రజిత

నవతెలంగాణ-రెంజల్
హెచ్ఐవి, గృహించ చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించినట్లు వార్డు ఆర్గనైజేషన్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ రజిత స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని వీరన్నగుట్ట గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించారు. హెచ్ఐవి సోకిన వారికి ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. వారికి పింఛన్, ఉచిత బియ్యం అందించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. హెచ్ఐవి సోకిన వారి వివరాలను గోప్యంగా ఉంచనున్నట్టు వివరించారు. వారికి ఉచితంగా మందులను సైతం అందజేస్తుందని ఆమె పేర్కొన్నారు. గృహహింస చట్టం కింద మహిళలకు రక్షణ కల్పించడానికి తమ ఆర్గనైజేషన్ ద్వారా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే తన ఫోన్ నెంబర్‌కు సమాచారం అందించాలని బాధితులకు రక్షణగా నిలుస్తామని ఆమె పేర్కొన్నారు.

మండలంలో గాలివాన బీభత్సం


గాలివానతో నేలకొగిన చెట్లు, విద్యుత్ స్థంబాలు

నవతెలంగాణ-రామారెడ్డి
మండలంలో మంగళవారం గాలివాన బీభత్సం సృష్టించింది. ఒక్కసారిగా ఈదురు గాలితో పాటు భారీ వర్షం కురవడంతో.. రామారెడ్డి-కామారెడ్డి రహదారిలో చెట్లు, విద్యుత్ స్తంభాలు, షెడ్లు విరిగి పడడంతో రవాణా వ్యవస్థ ఇబ్బందిగా మారింది. ఏఎస్ఐ రవీందర్ ఆధ్వర్యంలో చెట్లను తొలగించారు. విద్యుత్ అధికారులు విద్యుత్‌ను పునరుద్ధరించారు.

అరవింద్ గెలుపుతో సంబురాలు


సంబురాలు జరుపుకుంటున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు

నవతెలంగాణ-రెంజల్
మండల కేంద్రమైన రెంజల్ గ్రామంలో మంగళవారం బిజెపి పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ గెలుపొందడంతో స్థానిక యువకులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఆయన గెలుపుతో గ్రామంలో టపాసులు కాల్చి స్వీట్లు పంచడంతోపాటు యువత చిన్నారులు ఈ సంబరాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వీర్ల రాజు, మెట్టు రంజిత్ కుమార్, తగిలేపల్లి అంజయ్య, రాకేష్‌రెడ్డి, స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు, చిన్నారులు పాల్గొన్నారు.

సాటాపూర్ చౌరస్తాలో..
నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులుగా ధర్మపురి అరవింద్ గెలుపొందడంతో రెంజల్ మండలం బిజెపి నాయకులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. భాజాభజంత్రీలతో చౌరస్తాలో టపాసులు కాల్చి విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గోపికృష్ణ, రెంజల్ మాజీ మండలాధ్యక్షులు మేక సంతోష్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు క్యాతం యోగేష్, సీనియర్ నాయకుడు ఆశడి భూమన్న, ఓబీసీ జిల్లా కార్యదర్శి గోజ్జ గంగాధర్, మార నాగభూషణం పార్ధ రమేష్, బిజెపి బూత్ అధ్యక్షులు డి.నరేష్, గుండ్ల పోశెట్టి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం


ఈదురుగాలులకు నేలకొరిగిన మామిడి చెట్టు

నవతెలంగాణ-వర్ని
చందూర్ మండలం నుంచి బోధన్ వైపు వెళ్ళే రహదారిపై మంగళవారం వీచిన ఈదురుగాలులకు మామిడి చెట్టు విరిగి నెలకొరిగింది. అటుగా వాహనాలపై వెళ్ళే ప్రయాణికులు దూరంగా ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. ఆ సమయంలో ఏదైనా వాహనాలు కొంత ముందుకొస్తే పెద్ద ప్రమాదం సంభవించేంది.

పెద్దమ్మ ఆలయం అభివృద్ధి కోసం విరాళం అందజేత


విరాళం అందజేసిన దంపతులను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-దోమకొండ
మండల కేంద్రానికి చెందిన బావగారి చంద్రకళ, రామస్వామి పెద్దమ్మ ఆలయ అభివృద్ధిలో భాగంగా, తమవంతుగా 16 తులాల వెండిని పెద్దమ్మ ఆలయం కమిటీ అధ్యక్షులు పున్న రాములుకు మంగళవారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం కమిటీ అధ్యక్షులు పున్న లక్ష్మన్ మాట్లాడుతూ.. పెద్దమ్మ ఆలయం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఆలయం అభివృద్ధికి కృషి చేసిన దాతల కుటుంబానికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యవర్గ సభ్యులు, కులపెద్దలు కడారి అంజయ్య, అబ్రబోయిన రాజేందర్, మామిండ్ల పెద్ద రాజనర్సు, అబ్రబోయిన బాలయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుకల్లాల నిర్మాణానికి స్థలాలను గుర్తించండి

- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి
రైతు కల్లాల నిర్మాణానికి, ఆయా గ్రామాల్లో స్థలాన్ని గుర్తించాలని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మద్దికుంట, రెడ్డిపేట్, అన్నారం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో రైతులతో సమావేశమై, ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన రైతుకల్లాల నిర్మాణాన్ని చేపట్టడానికి గ్రామానికి నాలుగు ఎకరాల చొప్పున స్థలాన్ని గుర్తించాలని, స్థలం లేని గ్రామాల్లో, భూమిని కొనుగోలు చేసి కల్లాలను ఏర్పాటు చేద్దామని తెలిపారు. ఈ నెల 15వ తేదీలోపు గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసుకొని, రైతుకు అనువైన చోట స్థలాలను అందించాలని సూచించారు. కల్లాలతో పాటు షెడ్లు, తాగునీరు అందించే ఏర్పాట్లు చేసుకుందామని సూచించారు. స్థానిక సమస్యలపై త్వరలో గ్రామాల్లో సదస్సులను ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కార్యక్రమంలో బీజేపీ గ్రామ అధ్యక్షులు ముత్యాల రాజు, ఆలయ కమిటీ చైర్మన్ గోజారి లచ్చిరెడ్డి, నాయకులు గోపు గంగారాం, ఫిఫావత్ తిరుపతి, వడ్ల లింగమాచారి, కుమ్మరి రాజశేఖర్, ముద్దం నర్సింలు, తాండ్ర రామస్వామి, సిద్ధం శంకర్, వడ్ల కిష్టయ్య, బొమ్మిడి సతీష్ రెడ్డి, మైసి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ సంబరాలు

నవతెలంగాణ-విలేకరుల బృందం
బోధన్ : ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులు విజయం సాధించడంతో మంగళవారం సాలూర, సాలూర క్యాంపు గ్రామాలలో టీడీపీ పార్టీ పూర్వ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ టపాసులు పేలుస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో ఎన్టీఆర్ హయాంలో ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన టీడీపీ మళ్లీ ఆంధ్రప్రదేశ్‌లో విజయం సాధించి చంద్రబాబు నాయకత్వంలో పూర్వవైభవం వచ్చిందని అన్నారు. ఈ నెల 9వ తేదీన అమరావతిలో చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వెంకటిపటేల్, బొర్రగంగరాం, సతీష్, సాయినాథ్, రామకృష్ణ, గంగాధర్, సంగు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనగర్‌లో టీడీపీ సంబురాలు
వర్ని : బాన్సువాడ నియాజకవర్గంలోని వర్ని మండలం శ్రీనగర్ గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు కూటమి అభ్యర్థులకు స్పష్టమైన మెజారిటీ ఇచ్చారని, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అభివృద్ధి చేయటానికి ఆంధ్రప్రదేశ్‌కు కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వ ఏర్పాటుకు స్పష్టమైన మెజారిటీ ఇచ్చినందుకు ఆంధ్ర ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికైన కూటమి అభ్యర్థు లందరికీ అభినంద నలు తెలిపారు.


వర్నిలో...

కోటగిరి : మండల కేంద్రంలోని మిర్జాపూర్ కాలనీలో గల ఎన్టీఆర్ చౌరస్తాలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు అఖండ విజయం సాధించడంతో ఎన్టీఆర్ అభిమానులు పార్టీలకతీతంగా టపాకులు పేల్చి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో కొత్తపల్లి విండో అధ్యక్షులు డాక్టర్ సునీల్ కుమార్, అభిమానులు కొల్లూరు కిషోర్, వేములపల్లి శ్రీనివాస్, గంగాధర దేశాయ్, శివరాజ్ దేశాయ్, అరుణ్ కుమార్, కోట్టం మనోహర్, తదితరులు పాల్గొన్నారు.


కోటగిరిలో...


బోధన్: సంబురాల్లో పాల్గొన్న టీడీపీ అభిమానులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
4
బుధవారం | జూన్ 05, 2024 | www.navatelangana.com

344 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ పూర్తి

- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలోని 350 దాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండగా ఇప్పటివరకు 344 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ పూర్తయిందని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు.54,715 మంది రైతుల నుంచి రూ.694 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. 3.15 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు రైతుల ఖాతాలలో రూ. 659 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. ఇంకా ఆరు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ముమ్మరంగా చేపట్టాలని సొసైటీల సీఈఓ లను కోరుతున్నామన్నారు.

మహిళా గ్రామ సంఘ సమావేశం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



మండలంలోని పడకల్ గ్రామంలో గాంధీజీ మహిళా గ్రామ సంఘ సమావేశం నిర్వహించినట్టు కమ్యూనిటీ కోఆర్డినేటర్ దశరథ్ తెలిపారు. ఈ సమావేశంలో బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, గ్రామ సంఘం రికవరి గురించి చర్చించారు. గ్రామంలోని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ ఏక రూప దుస్తలు టైలరింగ్ ఉన్న ప్రతి మహిళ కుట్టి ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలోని గ్రామంలోని మహిళా సంఘాల ప్రతినిధులు, వీవోఏ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన కౌంటింగ్

- కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ సాఫీగా సాగిన ఓట్ల లెక్కింపు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ, డిచ్‌పల్లి

పార్లమెంట్ ఎన్నికల్లో చివరి అంకమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసింది. పార్లమెంటు నియోజకవర్గంలోని ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో పోలైన ఓట్లను డిచ్‌పల్లి మండలం నడిపల్లిలోని సీఎంసీ కళాశాలలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ మంగళవారం లెక్కింపు జరిపారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ భాషా, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు కౌంటింగ్ ప్రక్రియను ఆద్యంతం పర్యవేక్షించారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్, లలిత్ కుమార్ ఓట్ల లెక్కింపు తీరును నిశితంగా పరిశీలించారు. ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఫలితంగా ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యింది. ఉదయం 5.00 గంటల నుండే కౌంటింగ్ కోసం సన్నాహాలు చేపట్టారు. ఎన్నికల పరిశీలకులు, అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో కలెక్టర్ నేతృత్వంలో కౌంటింగ్ సిబ్బంది మూడవ రాండమైజేషన్ నిర్వహించి, ఆ జాబితా ప్రకారంగా సిబ్బందిని ఆయా టేబుళ్ల వద్ద ఓట్ల లెక్కింపు బాధ్యతలు కేటాయించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించిన మీదట, ఈవీఎంలలో నమోదైన ఓట్లను లెక్కిస్తూ రౌండ్ల వారీగా ఫలితాలను వెల్లడించారు. ముందస్తుగానే టేబుళ్ల వారీగా కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయకులు, సూక్ష్మ పరిశీలకులతో పాటు స్ట్రాంగ్ రూంల నుండి వెంటదివెంట ఈవీఎంలను కౌంటింగ్ హాళ్లకు తరలించేలా అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలను తుచ తప్పకుండా పాటిస్తూ, వెంటదివెంట ఓట్ల లెక్కింపు జరుపుతూ ఫలితాలు వెల్లడించారు. మధ్యాహ్నం మూడు గంటల సమయానికే పోస్టల్ బ్యాలెట్లతో పాటు, పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు పూర్తి కాగా, అన్ని అంశాలను సరిచూసుకున్న మీదట రిటర్నింగ్ అధికారులు ఒక్కో రౌండ్ వారీగా ఫలితాలను వెల్లడించారు. మొత్తం 29 మంది అభ్యర్థులు పోటీ చేయగా, ఒక్కో అభ్యర్థి వారీగా పోల్ అయిన ఓట్ల వివరాలను ప్రకటించారు. ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 13 రౌండ్లలో పూర్తి చేయగా, బోధన్ 14 రౌండ్లు, నిజామాబాద్ అర్బన్ 15 రౌండ్లు, నిజామాబాద్ రూరల్ 15 రౌండ్లు, బాల్కొండ 14 రౌండ్లు, కోరుట్ల 15 రౌండ్లు,



కౌంటింగ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, తదితరులు

జగిత్యాల 15 రౌండ్లలో కౌంటింగ్ జరిపిన మీదట రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తుది ఫలితాలను అధికారి కంగా ప్రకటిం చారు. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన సిట్టింగ్ ఎం.పీ ధర్మపురి అరవింద్ కు పోస్టల్ బ్యాలెట్లను కలుపుకుని మొత్తం 592318 ఓట్లు వచ్చాయని, రెండవ స్థానంలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవం రెడ్డికి 483077 ఓట్లు పోల్ అయ్యాయని వివరించారు. దీంతో బీజేపీ అభ్యర్థి అరవింద్ 109241 ఓట్ల మెజారిటీతో గెలుపొందారని కలెక్టర్ ప్రకటించారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన బాజిరెడ్డి గోవర్ధన్ కు 102406 ఓట్లు వచ్చాయని తెలిపారు. నోటాకు 4440 పోల్ అయ్యాయని, మొత్తం 7780 పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో 414 ఓట్లు వివిధ కారణాల వల్ల చెల్లుబాటు కాలేదని వివరించారు. నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా గెలుపొందిన ధర్మపురి అరవింద్ కు పరిశీలకుల సమక్షంలో కలెక్టర్ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.



కౌంటింగ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

కాగా, రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, ఇతర ఉన్నతాధికారులు కౌంటింగ్ కేంద్రంలోనే ఉండి, ఓట్ల లెక్కింపు పూర్తయ్యేంత వరకు నిశితంగా పర్యవేక్షణ జరిపారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాలలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి, 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలు చేశారు. కౌంటింగ్ కేంద్రం లోనికి ఇతరులెవరిని అనుమతించలేదు. కౌంటింగ్ సిబ్బందితో పాటు వివిధ బాధ్యతలు నిర్వర్తించిన సిబ్బందికి ఎంట్రీ పాసులు జారీ చేసినప్పటికీ, వారిని సైతం క్షుణ్ణంగా తనిఖీలు చేసి కౌంటింగ్ విధులకు పంపించారు. సెల్ ఫోన్ లు, వీడియోలు, కెమెరాలను నిషేధించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కౌంటింగ్ ప్రక్రియ సందర్భంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ఏ.డీ.ఈ తోట రాజశేఖర్ నేతృత్వంలో ట్రాన్స్కో సిబ్బంది చర్యలు తీసుకున్నారు. పకడ్బందీ ఏర్పాట్ల నడుమ అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో పూర్తి పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపును పూర్తి చేసి పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ప్రక్రియను విజయవంతంగా ముగించడంలో జిల్లా యంత్రాంగం సఫలీకృతమైంది. ఎలాంటి ఆటంకాలు లేకుండా జిల్లాలో ఎన్నికలను సాఫీగా నిర్వహించడానికి సహకరించిన వారందరికీ రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అంకితభావంతో కృషి చేసిన అధికారులు, సిబ్బందిని అభినందించారు.



ఎంపీ అరవింద్‌కు ఎన్నిక ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న కలెక్టర్

బీజేపితో బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం

- జీవన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేసిన వారందరికీ ధన్యవాదాలు
- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంగ్రెస్ అభ్యర్థి ఓటమికి రెండు కారణాలు ఉన్నాయని బిఅర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో నామమాత్రంగా పాల్గొని, కేసీఆర్ తన కుటుంబాన్ని, కవితను అవినీతి నుండి కాపాడుకోవడానికి, తన పార్టీని బీజేపీ పార్టీ అభ్యర్థుల గెలుపునకు లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నారని, దీనివల్ల కాంగ్రెస్ పార్టీ కొన్ని స్థానాలో ఓటమి చెందిందని ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. పార్లమెంట్ (లోక్‌సభ) సాధారణ ఎన్నికలు-2024 ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన (18 ఎప్రిల్ నుండి ఎన్నికల ప్రచారం ముగిసే వరకు తీవ్రమైన ఎండలను కూడా లెక్కచేయకుండా, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టి జీవన్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఎన్నికల కౌంటింగ్ ముగిసిన తర్వాత ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. బీజేపి మత ప్రాతిపదికగా ప్రజలను రెచ్చగొట్టి, ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యహరించిందని పేర్కొన్నారు. ఏదేమైనా ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని వివరించారు.

విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న నర్సారెడ్డి దంపతులు

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ వాస్తవ్యులు స్థానిక జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ-నర్సారెడ్డి దంపతులు అమ్మవారి ఆలయ నిర్మాణం కోసం మంగళవారం రూ.51,116విరాళంగా అందజేశారు. ఆయన నివాసంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టు సభ్యులు విరాళం అందజేసిన జడ్పీటీసీ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మరి కొంతమంది దాతలు ఆలయ అభివృద్ధి కోసం ముందుకు రావాలని కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎర్రోళ్ల విజయ్, గద్దల గంగారాం, కంచు గంగాధర్, బొట్ల భూమన్న, గొర్రె చిన్న రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా ఎన్నికైన సురేష్ షెట్కర్‌కు శుభాకాంక్షలు తెలిపిన సుభాష్‌రెడ్డి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

జైహీరాబాద్ పార్లమెంట్ ఎంపీగా ఎన్నికల్లో విజయం సాధించిన సురేష్ షట్కార్‌ని కౌంటింగ్ హాల్ దగ్గర ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి మంగళశారం కలిసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం తన గెలుపు కోసం ఎల్లారెడ్డి సెగ్మెంట్లో అహర్నిశలు కృషిచేసిన వడ్డేపల్లి సుభాష్ రెడ్డి బృందానికి సురేష్ షెట్కర్ ధన్యవాదాలు తెలిపారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న వడ్డేపల్లి శుభాష్‌రెడ్డి

చేనేత సమైక్య తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులుగా చింతల శంకర్ నేత

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

రాష్ట్ర అధ్యక్షులు రామమోహన్ నేత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాముని సుదర్శన్ నేత ఆధ్వర్యంలో రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులుగా చింతల శంకర్‌ను నియమించినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ నేత మంగళవారం తెలిపారు. చింతల శంకర్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులుగా పదవి బాధ్యతలు ఇచ్చినందుకు కొండ రామ్మోహన్ తో పాటు సుదర్శన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు పద్మశాలి సమాజానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఎల్లవేళల అందిస్తూ వారికి అందుబాటులో ఉంటూ, తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కొండా రామ్మోహన్ నేత ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామన్ సుదర్శన్ నేత, రాష్ట్ర అధికార ప్రతినిధి కొంపెల్లి బాలరాజు నేత,కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెర రాజయ్య నేత ,జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ సిరి గాద రాజేందర్ నేత ,ఎల్లారెడ్డి మండల యూత్ అధ్యక్షులు చింతల గుణధీర్ నేత, కామారెడ్డి టౌన్ కార్యదర్శి బిట్ల యోగేష్ నేత, తదితరులు పాల్గొన్నారు.



చింతల శంకర్‌కు నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

స్కూల్ యూనిఫాంలు సకాలంలో అందించాలి : ఏపీడి



యూనిఫాంలను పరిశీలిస్తున్న ఏపీడీ

నవతెలంగాణ-బాల్కొండ

మండల సమాఖ్య ఆధ్వర్యంలో బాల్కొండ, కిసాన్ నగర్ గ్రామాల్లో జరుగుతున్న ప్రభుత్వ పాఠశాల పిల్లల స్కూల్ యూనిఫామ్ తయారు చేసే యూనిఫామ్ కటింగ్, స్టిచ్చింగ్ సెంటర్‌ను మంగళవారం ఏపీడి రవీందర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏపిడి మాట్లాడుతూ.. పాఠశాల పిల్లల యూనిఫాంలను సకాలంలో అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిపిఎం సాయిలు, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఏపీఎం గంగాధర్, సమాఖ్య సిసిలు, వివోఏలు పాల్గొన్నారు.

గాలి దుమారం బీభత్సం

- పడిపోయిన టెంట్లు



కమ్ముకున్న మేఘాలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఒకేసారిగా గాలి దుమారం రావడంతో డిచ్పల్లి సిఎంసి కౌంటింగ్ కేంద్రం వద్ద టెంట్లు, కుర్చీలు ఎక్కడికక్కడ పడిపో యాయి. అంతే కాకుండా ఆకాశం మేఘా వృతమై వర్షం ఇప్పుడే కురు స్తుంది అనే విధంగా మారి చినుకులు మాత్రమే పడ్డాయి



కౌంటింగ్ కేంద్రంవద్ద కూలిపోయిన టెంట్

మంటగలుస్తున్న మానవ సంబంధాలు

- నాలుగేళ్ల కూతుర్ని చంపిన తండ్రి
- నమ్మినవారే ఉసురుతీస్తున్నారు
- నగలు ఆస్తుల కోసం కొన్ని, వివాహేతర సంబంధాలతో మరిన్ని ఘాతుకాలు

నవతెలంగాణ-ఆర్మూర్

సమాజంలో రోజురోజుకు మానవ సంబంధాలు మంట కలుస్తున్నాయి. బంధాలు ,అనుబంధాలు, నమ్మకాలకు నూకలు చెల్లిపోతున్నాయి. క్షణికావేశం ,మద్యం మత్తు డబ్బు వ్యామోహంతో దారుణాలకు పొడిగడుతున్న ఘటనలు నేటి సమాజంలో సర్వసాధారణమై పోతున్నవి ..ఆస్తులు ,భూతగాదాలు అన్ని వర్గాల ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నవి... తాజాగా డివిజన్ లోని మాట్లూర్ మండలం కేంద్రంలోని ధర్మోరా గ్రామంలో అభం శుభం తెలియని నాలుగు సంవత్సరాల పాపను గొంతు నమిలి దారుణంగా హతమార్చిన కసాయి తండ్రి వెలుగులోకి వచ్చింది..



అయినవారే హత మారుస్తున్నారు...

ఉమ్మడి జిల్లాలో వివాహేతర సంబంధాల హత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి.. జీవితాంతం కలిసి ఉంటానంటూ పెళ్లి చేసుకున్న భార్య భర్తలు ఒకరిపై ఒకరు అనుమానం, అక్రమ సంబంధాలతో కట్టుకున్న వారిని కడతేరుస్తున్నారు. అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని ప్రియుడితో కలిసి భర్తలను చంపుతున్న భార్యలు, అనుమానంతో భార్యను చంపిన భర్త, కామారెడ్డి జిల్లా కేంద్రంలో భార్య తన తల్లిదండ్రులతో కలిసి భర్తను హత్య చేయించిన ఘటనలు ఇలా ఎన్నో...

బంగారం కోసం ఒకరు పెంచుకున్న వాడే మరొకరు...

గత సంవత్సరం జూలై 19న ఒంటరిగా నివసిస్తున్న అక్కాచెల్లెళ్ల వద్ద ఉన్న బంగారం కోసం వియ్యంకుడు హత్య చేసిన ఘటన ఆర్మూర్ పట్టణంలోని జిరాయిత్ నగర్‌లో జరిగింది. బంగారు నగల కోసం తనను పెంచుకున్న వారిని కడతేర్చిన ఘటన గత అక్టోబర్ ఆలూర్ మండల కేంద్రంలో జరిగింది.. మండల కేంద్రానికి చెందిన గంగారం ,గంగామణి దంపతుల కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, బోధన్ లోని తమ బంధువుల పిల్లాడిని [illegible] పెంచుకున్నారు..ఆయనకు నేరచరిత్ర ఉన్న వ్యక్తి పరిచయం కాగా, ఆయన మాటలు నమ్మి బంగారు నగల కోసం వారిని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు.

ఇద్దరు చిన్నారులను చంపి తాను ఆత్మహత్య చేసుకొని...

తనకు పెళ్లి కావడం లేదని అక్కసుతో అన్న పిల్లలను హత్య చేసిన ఘటన సంచలనం రేపింది. రెంజల్ మండలం లోని దూపల్లి గ్రామానికి చెందిన దంపతులు జిల్లా కేంద్రంలో నివాసం ఉండేవారు. వారితో పాటు తమ్ముడి వరుస అయిన వ్యక్తి నివసించే వాడు తనకు పెళ్లి కావడం లేదని మానసికంగా కృంగిపోయిన అతను తన అన్న పిల్లలు ఇద్దరిని కేశపూర్ రోడ్డు లోని ఓ ఖాళీ స్థలానికి తీసుకెళ్లి పెట్రోలు పోసి నిప్పు అంటించాడు. ఆ తర్వాత బాసర వద్ద గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.

ఇదే మాక్లూర్ మండలంలో....

గత సంవత్సరం డిసెంబర్లో ఇదే మాకూర్ మండలంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురిని 15 రోజుల వ్యవధిలోనే వారందరినీ వేర్వేరు ప్రాంతాలకు తీసుకెళ్లి అతికిరాతకంగా చంపేసిన ఘటన ఉమ్మడి జిల్లా ప్రజలు కంటతడి పెట్టారు. ఆస్తికోసం నమ్మిన స్నేహితుడే నరహంతకుడిగా మారి వేర్వరు ప్రాంతాలకు తీసుకెళ్లి కడతేర్చిన వైనం తీవ్ర విషాదాన్ని నింపింది.. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆస్తిపై కన్నేసిన ప్రశాంత్ అనే నిందితుడు స్నేహితుడైన ప్రసాద్ అతని కుటుంబం మొత్తాన్ని నమ్మించి నట్టె ముంచడమే కాకుండా ఆరుగురిని కడతేర్చాడు.. చిన్నపిల్లలు ఆడవారు అని చూడకుండా దారుణంగా హత్య చేసి మృతదేహాలను దహనం చేశాడు. ప్రసాద్‌తో పాటు ఆయన భార్య శాన్విక ,ఇద్దరూ పిల్లలు చైతు, చైత్రీ, చెల్లెలు స్వప్న, శ్రావణి లను వరుసగా దారుణ హత్యలకు పాల్పడ్డాడు. నిందితుడు ప్రశాంత్‌కు ఆయన తల్లి సోదరుడు మరో ఇద్దరు యువకులు సహకారం అందించడంతో వీరంతా ఊచలను లెక్కబెడుతున్నారు. ఇలా పలు కారణాల వల్ల వరుస హత్యలు తీవ్ర కలవరం రేపుతున్నవి ..మాట్లూర్ మండలంలోని ధర్మోరా లో చిన్నారి హత్య తీవ్ర విషాదాన్ని నింపింది. నమ్మిన వారిని హతమారుస్తున్న ఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నవి.

ఎంపీగా ఎన్నికైన సురేష్ షెట్కర్‌కు శుభాకాంక్షలు

- మున్సిపల్ చైర్‌పర్సన్

గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-కామారెడ్డి

జహీరాబాద్ నియోజకవర్గం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీగా ఎన్నికైన సురేష్ షేట్కార్ కు కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించి అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నామన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అందజేత



ఫోన్ అందజేస్తున్న ఎస్ఐ

నవతెలంగాణ ఎల్లారెడ్డి

పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితునికి అందించినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని హాజీపూర్ తాండకు చెందిన సభావాత్ సంగ్రామ్ ఏప్రిల్ 4న ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో తన ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. దాంతో ఎల్లారెడ్డి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. సిఇఈఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి సెల్‌ఫోన్ గుర్తించి స్వాధీనం చేసుకొని బాధితుడికి అందజేశారు. తన సెల్‌ఫోన్ స్వీకరించిన సంగ్రామ్ పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

పార్టీలలో వెన్నుపోటు దారులే..

- ఎన్నికల ప్రచారం తర్వాత పత్తాలేని నాయకులు
- ఎన్నికల ఫలితాలలో వెలుగుచూసిన నాయకుల పనితీరు

నవతెలంగాణ-బోధన్

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయా పార్టీలలో స్థానిక నాయకులు తమ నాయకుడికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారంలో గొంతెత్తి కోరారు. ఎంపీ అభ్యర్థులు బోధన్ మండలంలో ఎన్నికల ప్రచారంలో వచ్చిన సందర్భంగా ప్రచారంలో అంతా తామే నాయకులు అన్నట్లు హడావిడి చేశారు. తీరా ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత ఏ నాయకుడు కూడా అందుబాటులో లేకుండా పోయారు. దాంతో కార్యకర్తలు, నాయకుల తీరుపై అసహనం వ్యక్తం చేయవలసి వచ్చింది. పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపు కోసం ఎవరికి వారే తీవ్రంగా శ్రమించారు. అంతవరకు బాగానే ఉంది. కానీ వారు ఎన్నికలలో అధిక ఓట్లు సాధించి విజయం సాధించడానికి స్థానిక నాయకులను నమ్ముకుంటే వారు నట్టేంటా ముంచినట్లు విమర్శలు వస్తున్నాయి. ఎందుకనగా ప్రచారంలో అభ్యర్థులతో అంతా మేమే అన్నట్లు వ్యవహరించిన నాయకులు ఓటింగ్ శాతం పెంచడానికి, అభ్యర్థుల విజయానికి కృషి చేయలేదని తేటతెల్లమైంది. దానికి బోధన్ మండలంలో నమోదైన ఓటింగ్ శాతమే నిదర్శనం. బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ తాను గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులే గెలిపిస్తాయని ధీమాగా ప్రచారం నిర్వహించారు. కానీ బోధన్‌లో ఆ పార్టీకి అతి తక్కువ స్థాయిలో ఓట్లు వచ్చాయి. దీన్ని బట్టి చూస్తే నాయకులు, కార్యకర్తలు సరిగా పనిచేయలేదా? లేక ఇతర పార్టీలకు సహకరించి వెన్నుపోటు పొడిచారా అన్న సందేహం కార్యకర్తలలో వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం బోధన్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది.



కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డికి బోధన్, నిజామాబాద్, జగిత్యాలలో ఓటింగ్ శాతం పెరిగింది. కానీ అభ్యర్థి గెలుపునకు అవి ఏమాత్రం పనికిరాకుండా పోయాయి. దాంతో బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ చేతిలో ఘోర పరాజయం చవిచూడవలసి వచ్చింది. మరి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూడా నాయకులు కాంగ్రెస్‌కు ఓట్లు పడడానికి ఎందుకు వెనుకపడ్డారు?, లేక కాంగ్రెస్ సంక్షేమ పథకాలు జనంలో ప్రచారం చేయడానికి విఫలమయ్యారా అనే సందేహాలు కార్యకర్తలలో కలుగుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి ఎంపీగా గెలిస్తే బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి ఖాయమని అంతటా ప్రచారం జరిగింది. మరి దీనిని బట్టి చూస్తే సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి వస్తుందా రాదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇక బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ఎన్నికల ప్రచారం ప్రధాని మోడీ అమలు చేసిన సంక్షేమ పథకాలు ఆయన విజయానికి దోహదపడ్డాయని పలువురు వారి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలాగే బీజేపీకి ముఖ్యంగా యువత చేరువ కావడం వారు చాపకింద నీరులా ప్రచారం చేయడం, అలాగే ఎమ్మార్పీఎస్ నాయకులు సైతం బీజేపీ విజయానికి తీవ్రంగా కృషి చేయడంతో ధర్మపురి అర్వింద్ రెండోసారి ఎంపీగా విజయం సాధించడానికి మార్గం సులువైంది. ఏదిఏమైనా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలో ఉన్న గ్రూపు రాజకీయాలు, వెన్నుపోటుదారుల తీరే ఆ పార్టీల అభ్యర్థుల పరాజయానికి కారణమని పలువురు వారి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

బీజేపీ గెలుపులో ఎమ్మార్పీఎస్ కీలక పాత్ర

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ అభ్యర్థన మేరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ బిజెపి అభ్యర్థుల గెలుపునకు చేసిన కృషి ఈ పార్లమెంట్ ఎన్నికలలో కీలకమైంది. దాంతో పలుచోట్ల బిజెపి ఎంపీ అభ్యర్థులు విజయం సాధించారు. గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అధికారంలో ఉన్న ప్రతి పార్టీని, ప్రతిపక్ష పార్టీల నాయకులను అభ్యర్థిస్తూనే ఉన్నారు. అయితే ఆయా పార్టీల పెద్దలు మందకృష్ణ మాదిగ సేవలు వినియోగించుకుంటూ, ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీలు ఇస్తూ ఇప్పటివరకు కాలయాపన చేస్తూనే ఉన్నారు. కానీ ఏ ప్రభుత్వం కూడా ఎస్సీ వర్గీకరణ చేయలేకపోయింది. దాంతో గత కొన్ని నెలల క్రితం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో విశ్వరూప మహాసభ నిర్వహించారు. ఈ సభకు లక్షలాదిమంది ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఇదే సభకు ప్రధాని నరేంద్ర మోడీ కూడా హాజరయ్యారు. జన ప్రభంజనం చూసిన ప్రధాని నరేంద్ర మోడీ తాము మరోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణ చేసి తీరుతామని మందకృష్ణ మాదిగకు హామీనిచ్చారు. అయితే ఈ పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులకు ఎఆర్పిఎస్ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు ప్రకటించి వారి విజయానికి కృషి చేయాలని ప్రధాని కోరారు. ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రధాని మాట ఇచ్చిన సందర్భంగా మందకృష్ణ మాదిగ బిజెపి పార్టీ అభ్యర్థుల విజయానికి తాము కృషి చేస్తామని ప్రకటించారు. దాంతో ఆయన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బిజెపి అభ్యర్థులు పోటీ చేస్తున్న ఆయా నియోజకవర్గాల్లో ఆయన స్వయంగా వెళ్లి అభ్యర్థులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిజెపి పార్టీని ఆదరించాలని ఆయా పార్టీల ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఆయన చేసిన ప్రచారంలో భాగంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, నిజామాబాద్‌లో ధర్మపురి అరవింద్, ఈటెల రాజేందర్ ఎంపీగా విజయం సాధించారు. బిజెపి, కాంగ్రెస్ రాష్ట్రంలో నువ్వా నేనా అన్నట్లు పోటీపడిన సందర్భంలో బిజెపి అభ్యర్థుల విజయానికి ఎమ్మార్పీఎస్ మద్దతు కీలకంగా మారి సులువుగా విజయం సాధించారు. బిజెపి పార్టీ కేంద్రంలో మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్ ఎత్తివేస్తారని అలాంటి పార్టీకి ఎలా మద్దతిస్తారని మందకృష్ణ మాదిగను ఎందరో ప్రశ్నించారు. అలాంటి ప్రశ్నలకు మందకృష్ణ మాదిగ చిరునవ్వుతో సమాధానం ఇస్తూ భవిష్యత్తు గురించి తనదైన స్టైల్‌లో వివరించారు. ఏది ఏమైనా బిజెపి అభ్యర్థుల విజయానికి ఇచ్చిన మాటకు అనుగుణంగా సహకరించిన మందకృష్ణ మాదిగ మరి ప్రధాని నరేంద్ర మోడీకి ఎస్సీ వర్గీకరణ చేయాలని అభ్యర్థించిన ఆయనకు ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటారో? లేదో వేచి చూడాల్సిందే.

మండలంలో వరినాట్లు ప్రారంభం



వరినాట్లు వేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఎడపల్లి

ఎడపల్లి మండలంలో ఖరీఫ్ సీజన్ వరినట్లు ప్రారంభమయ్యాయి. మండలంలోని బోరుబావులు కలిగిన రైతులు తమ పంట పొలాలను దుక్కులు దున్నుకొని వరి విత్తనాలు పోశారు. వరి నారు చేతికి రావడంతో మండలంలోని కుర్నాపల్లి గ్రామ శివారులో రైతులు మొట్టమొదటిసారిగా వరి నాట్లు వేస్తున్నారు. ఇదేవిధంగా మరో రెండు మూడు రోజుల్లో రైతులు వరి నాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఓ పక్క ఎండలు మండుతుండగా. మరోపక్క బోరు బావులు ఉన్న రైతులు వరి నాటు వేస్తున్నారు.

రాబోయే స్థానిక ఎన్నికల్లోనూ విజయం మాదే

- కాంగ్రెస్ నాయకులు



సంబురాల్లో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-వర్ని

రాబోయే స్థానిక ఎన్నికల్లోనూ విజయం మాదేనని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కర్ భారీ మెజారిటీతో గెలవడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వర్ని మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తా వద్ద బాణసంచాలు కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షులు సురేష్ బాబా, సీనియర్ నాయకులు మేక వీర్రాజు మాట్లాడుతూ.. పార్లమెంట్ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కర్‌ను ఎలాగైతే భారీ మెజార్టీతో గెలిపించుకున్నామో రాబోయే స్థానిక ఎన్నికలలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నేమాని వీర్రాజు, ఎండి భారీ, కుంకుమ దత్తు, ప్రశాంత్ పటేల్, శనిగరం కిసాన్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వర్నిలో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



వర్ని : టపాసులు పేల్చుతున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-వర్ని/పిట్లం

జహీరాబాద్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్‌కుమార్ షెట్కర్ భారీ మెజారిటీతో గెలుపొందటంతో వర్ని మండల కేంద్రంలోని సుభాష్‌చంద్రబోస్ చౌరస్తా వద్ద పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు బాణసంచాలు కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సురేష్ బాబా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నేమాని వీర్రాజు, మేక వీర్రాజు, ఎమ్‌డి భారీ, కుంకుమ దత్తు, ప్రశాంత్ పటేల్, తదితరులున్నారు.

పిట్లం : జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్ పార్లమెంటు ఎన్నికలలో 45,962 ఓట్ల మెజార్టీతో గెలుపు పట్ల మండల కేంద్రంలో పాటు తిమ్మానగర్, కంబాపూర్, ధర్మారం, రాంపూర్, మద్దెల్ చెరువు తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలే సురేష్ షెట్కార్ గెలుపునకు నాందిఅని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్‌రెడ్డి, బొడ్డ బాలరాజ్, అఫ్రోజ్, బుర్రెం బాలరాజ్, మైనార్టీ సోదరులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



పిట్లంలో సంబురాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డి గడ్డ కాంగ్రెస్ అడ్డా..

- మరోసారి రుజువైంది : కాంగ్రెస్ మండలాధ్యక్షులు సాయిబాబా



సంబురాల్లో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

గత రెండు పర్యాయాలు అసెంబ్లీ ఎన్నికలలో ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో వరుసగా ఎల్లారెడ్డి ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని సుపరిపాలన అందించి ఎల్లారెడ్డి ప్రజలకు సేవ చేస్తామని ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు కురుమ సాయిబాబా అన్నారు. మంగళవారం వెలువడిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ విజయం సాధించడంతో హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులతో కలిసి మిఠాయిలు పంచుకున్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ఎల్లారెడ్డి ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా మదన్ మోహన్‌రావు, ఎంపీగా సురేష్ షెట్కార్ సారథ్యంలో ఎల్లారెడ్డిని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అరవింద్ గెలుపుతో సంబురాలు

నవతెలంగాణ-ఎడపల్లి

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులుగా రెండోసారి ధర్మపురి అరవింద్ గెలుపొందడం పట్ల మండలంలోని జానకంపేట్, మంగల్‌పహాడ్, ఎడపల్లి ఆయా గ్రామాలలో బిజెపి నాయకులు, కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి ర్యాలీ నిర్వహించారు.

నెమ్లిలో హరితహరం

- రహదారికి ఇరువైపులా చెట్ల నరికివేత
- గ్రామ కార్యదర్శిపై గ్రామస్తుల ఆగ్రహం



చెట్లను నరికివేయడంతో తొలగిన పచ్చదనం



రహదారి పక్కన నరికి వేసిన చెట్లు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమానికి తూట్లు పడుతున్నాయి. బాన్సువాడ, బోధన్ వెళ్లే రహదారి మధ్యలో నసురుల్లాబాద్ మండలం నెమ్లి గ్రామానికి వెళ్లే రహదారికి ఇరువైపులా ఉన్న హరితహారం చెట్లను గ్రామపంచాయతీ సిబ్బందే ఇష్టానుసారంగా నరికి వేస్తున్నారు. బాన్సువాడ, బోధన్ రహదారి నుంచి గ్రామంలోకి వెళ్లే దారిలో హరితహారం చెట్లను నెమ్లి గ్రామ పంచాయతీ సిబ్బంది ఇష్టమొచ్చినట్లు తొలగిస్తున్నారు. ఒక్క మొక్కను నరికితే వంద మొక్కలు నాటాలని రాష్ట్ర ప్రభుత్వం నినాదాలు చేస్తుంటే.. ఎన్నో ఏండ్లుగా గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది పెంచి పోషిస్తున్న వారే చెట్లను నరికి వేయడంతో గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బందిపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏపుగా పెరిగిన చెట్లను నరకడం ఎందుకు?, ఏండ్ల తరబడి వాటిని పెంచడం ఎందుకంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఏపుగా పెరిగిన చెట్లను ఎందుకు నరికివేస్తున్నారంటూ గ్రామస్తులు ప్రశ్నించగా.. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆదేశాల మేరకు తాము చెట్లు నరికి వేస్తున్నామని గ్రామపంచాయతీ కార్మికులు తెలిపారు. సోమవారం దుర్కి గ్రామంలో హరితహారం చెట్లను నరికివేసిన వారిపై తగుచర్యలు తీసుకోవాలంటూ నసురుల్లాబాద్ ఎంపీడీవో నీలావతి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం మండలంలోని దుర్కీ గ్రామంలో హరితహారం చెట్లను తొలగించిన ఘటన మర్చిపోకముందే నెమలి గ్రామంలో తాజాగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఏకంగా దాదాపు 20కి పైగా చెట్లను నరికివేశారు. చెట్లను నరికేస్తే కేసులు పెడతామని హెచ్చరించే అటవీశాఖ అధికారులు నేతల మాటలువిని ఇష్టానుసారంగా కొట్టేయిస్తుంటే కనీసం ఆ వైపు కన్నెత్తి చూడటం లేదని పర్యావరణ ప్రేమికులు ఆరోపిస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం

మండలంలోని నెమలి గ్రామంలో హరితహారం చెట్లను నరికివేసినట్లు తమకు సమాచారం అందిందని ఆ గ్రామానికి వెళ్లి పూర్తిస్థాయిలో విచారణ జరిపి అనుమతి లేకుండా చెట్లను నరికి వేసిన వారిపై తగు చర్యలు ఉంటాయి.

- ఎంపీడీవో నీలావతి

ఖాళీగా.. ఖాతాలు



- పంచాయతీ నిర్వహణకు ఇబ్బందులు
- కార్యదర్శులపై పని భారం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

ఈ ఏడాది జనవరి 31వ తేదీతో సర్పంచుల పదవీకాలం ముగిసింది. ఫిబ్రవరిలో ప్రత్యేకాధికారుల పాలన మొదలైంది. వివిధ శాఖలకు చెందిన వారిని స్పెషల్ ఆఫీసర్లుగా ప్రభుత్వం నియమించింది. వారిలో కొందరికి గ్రామ పాలనపై ఎలాంటి అవగాహన లేక పంచాయతీల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. వారికి గ్రామ పాలన, నిధుల విషయంలో స్పష్టత లేకపోవడంతో గ్రామ పాలన పడకేసింది. దీంతో గ్రామ పంచాయతీల ఖాతాలు ఖాళీ అయ్యాయి. కనీసం కరెంట్ బిల్లులు, బోరు మరమ్మతులు, ట్రాక్టర్లకు డీజిల్ కొనలేని పరిస్థితులు మండల వ్యాప్తంగా నెలకొన్నాయి.

సర్పంచుల పదవీకాలం ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ల చేతుల్లోకి గ్రామ పాలన వెళ్లింది. వారికి నిధులు, విధులపై స్పష్టత లేక.. రావడం, పోవడం తప్పా ప్రత్యేకాధికారులు చేసిందేమీ లేక కార్యదర్శులకే పని భారమవుతోంది. ఆర్థిక పరమైన సమస్య వచ్చినప్పుడు స్పెషల్ ఆఫీసర్లు చేతులెత్తేయడంతో అప్పులు చేసి మరీ కనీస అవసరాలు తీర్చేందుకు పంచాయతీ కార్యదర్శులు నానా తంటాలు పడుతున్నారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి గ్రామ పాలనను కొనసాగిస్తున్నారు.

గ్రామ సిబ్బందికి నెలల కొద్దీ జీతాలు రాకపోవడంతో సొంతంగా డబ్బులు ఇచ్చి ప్రభుత్వం నుంచి వచ్చినప్పుడు తీసుకునే పరిస్థితి నెలకొన్నదని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక భారం పంచాయతీ కార్యదర్శులపై పడుతోందని, ప్రభుత్వం సమయానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

సమయానికి నిధులు రాక..

15వ ఆర్థిక సంఘం, స్టేట్ ఫైనాన్స్ ఇచ్చే నిధులు, పన్నుల వసూళ్లు పంచాయతీలకు ముఖ్యమైన ఆర్థిక వనరులు. చాలాకాలంగా ఎస్ఎఫ్సీ (స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్) నిధులు రావడం లేదు. కేంద్ర ప్రభుత్వం నేరుగా జనాభాకు అనుగుణంగా పంచాయతీకి ఇచ్చే నిధులు ప్రత్యేకపాలన ప్రారంభమైనప్పటి నుంచి రావడం లేదు. పన్ను వసూళ్లు అవుతున్నా ఖర్చులు పెరగడంతో మెయింటెనెన్స్ తప్పా మిగులు ఏమీ ఉండడం లేదు. ఇక మాకేం సంబంధం లేదన్నట్లుగా స్పెషల్ ఆఫీసర్లు కనీసం పంచాయతీల వైపు కన్నెత్తి చూడకపోవడంతో పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక, పనిభారం పడుతుంది. ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేస్తే ఉత్సాహంగా పనిచేసుకుంటామని కార్యదర్శులు అంటున్నారు.